


# మనం

## కడప | అన్నమయ్య





# సైకో లెవెన్ గా వ్యవహరిస్తున్న జగన్ మోహన్ రెడ్డి: తాతంశెట్టి నాగేంద్ర

చిట్వేలి ఫిబ్రవరి 5 మనం న్యూస్: రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమాలతో కూడిన పరిపాలన నడుస్తుంటే ఓరువలేక గతంలో తాము చేసిన గోరాలు బయటకు వస్తుంటే జగన్ భయపడి తప్పుడు రాజకీయాలకు సిద్ధపడ్డాడు తిరుమల లడ్డులు కల్తీ నెయ్యి వాడారు అనేది ముమ్మాటికి సీట్ నివేదిక స్పష్టంగా చెబుతున్న బుకాయిస్తున్నారు. ఎన్.డి.డి.బి ఇచ్చిన రిపోర్టర్లు జంతువు ఆనవాళ్లు ఉన్నాయని చెప్పారు ఆ విషయం బయటకు వచ్చాక ప్రభుత్వం విచారణ చేపట్టింది విచారణలో కూడా కల్తీ నెయ్యి వాడారు అని తేలింది. ప్రభుత్వం కచ్చితంగా దోశలను చట్టం ముందు నిలబెడుతుంది దాన్ని డైవర్ట్ చేసేందుకే అంబటి రాంబాబును జగన్ ఒక పావుగా వాడుకున్నారు. సిబిఐ మాకు క్లీన్ సీట్ ఇచ్చేసింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలి అంటూ జగన్ గోల చేస్తున్నారు ఎక్కడ క్లీన్ సిట్ ఇచ్చిందో చూపించండి ఆ నివేదిక చూస్తే జనం మీ చెంపలు వాయగొడతారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేసాలా ఒక ఫ్లెక్స్ వేయగానే గగ్గోలు పెడుతున్నారు అంటే వీళ్లకు భయం ఏ స్థాయిలో పుట్టిందో జనానికి అర్థం అయింది. ఫ్లెక్సీ వేస్తే గోల చేస్తున్న జగన్ వైసిపి సిద్ధం సభలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, పోలిన బొమ్మలు పెట్టి వాటిని వైసిపి గంజాయి బ్యాచ్తో కొట్టించి కాళ్లతో తన్నించనప్పుడు ఏమైంది ఈ సంస్కారం మీ విలువలు అప్పుడు రాక్షస నందం పొందింది జగన్ కాదా అని అడుగుతున్నా ము. ఆ ఫ్లెక్సీలో వాస్తవాలు ప్రజలకు చెప్పేలా ఉండటంతో జగన్ అర్జెంటుగా సంస్కారం గుర్తుకు వచ్చింది. అమ్మంటి రాంబాబు తిట్టినవి తిట్లే కాదు అవి బూతులే కాదు అంటూ జగన్ సర్టిఫికెట్ ఇస్తున్నాడు అంటే అతను మానసికంగా ఎంత దిగజారిపోయాడో తెలుస్తుంది లండన్ మందులు కూడా పనిచేయడం లేదు డోస్ పెంచాల్సిన అవసరం ఉంది. జగన్ కి బూతులు అంటే మహా ఇష్టం అదే పవిత్ర వాక్యాలు మాధురి వినిపిస్తాయి అమ్మంటే రాంబాబు కోడలు నాని జోగి రమేష్ వంశి పెద్ద నాని వాడే బూతులు ఆయనకు వినసొంపుగా ఉంటాయి. జగన్ దిగజారుడుతనం ఏ స్థాయిలో ఉంటుందంటే ఆయన తన సొంత చెల్లెలు పసుపు చీర ధరిస్తే కూడా ఓర్చుకోలేక అవాకులు చవాకులు మాట్లాడి ఇచ్చి అతని రోత మీడియాలో చండాలపు రాతలు రాయించాడు అలాంటి నీచ మనస్తత్వం ఉన్న వ్యక్తికి సమాజంలో పెరిగే అర్హత ఉందా? అమ్మంటే రాంబాబు అనే వ్యక్తి సంస్కారం ఉన్నవాడు అంట నిజమే రాష్ట్రమంతా అతని ఎక్స్ రాంబాబు అంటారు త్రిబుల్ ఎక్స్ రాంబాబు అని జగన్ ఇచ్చిన సర్టిఫికెట్ కాదు సంజన సుకన్య ఇచ్చారు ఆ సర్టిఫికెట్ కి జగన్ కూడా అండర్స్ మెంట్ ఇచ్చాడు అంటే రాంబాబు త్రిబుల్ ఎక్స్ పర్ఫామెన్స్ బాగా నచ్చింది ఉంటుంది.

పైగా రాంబాబుని కాపు టైగర్ అని పొగిడి కాపు సామాజిక వర్గాన్ని అవమానించారు కాపు కుల ప్రతిష్టను నిలబెట్టే పని ఒకటైన రాంబాబు చేశాడా పైగా రాంబాబు అనే వ్యక్తి కాపులను తీవ్రంగా అవమానించిన వాడు, కాపులు తాగుబోతులు, తిరిగిపోతులు అంటూ పెట్టినవాడు ఇప్పుడు కాపు టైగర్ ఎలా అయ్యాడు. సీకే నాయుడు మన దేశ క్రికెట్ జట్టు మొదటి టెస్ట్ కెప్టెన్ కూర్మ వెంకటరెడ్డి నాయుడు మద్రాసు ప్రెసిడెన్సీ ముఖ్యమంత్రిగా చేశారు కోడి రామ్మూర్తి గారు గొప్ప మల యోధుడు తోట నరసయ్య నాయుడు బ్రిటిష్ వాళ్ళను ఎదిరించి మచిలీపట్నం కోనేరు సెంటర్లో స్వరాజ్ జెండా ఎగరవేసిన స్వాతంత్ర సమరయోధుడు గన్న బత్తుల దాత దానశీల ఇలాంటి మహానుభావులు కాపు సామాజిక వర్గంలో ఉన్నవారు వీళ్ళు గురించి మాట్లాడాలి గాని సత్తెనపల్లిలో ఒక మైనర్ బాలుడు చనిపోతే వచ్చిన పరిహారం సగం లంచంగా తినేసిన అమ్మంటి రాంబాబును గురించి పొగిడి అతనితో సంస్కారవంతుడు టైగర్ పొగడాలి సన్మానాలు చేయాలి అంటే ఎలా? కచ్చితంగా మీకు మీరు అనుకుంటూ దగ్గరికి చెప్పులతో సన్మానం చేస్తారు జగన్ అనే వ్యక్తి వీకెండ్ పొలిటిషన్ ఈరోజు గురువారం ఈరోజు సాయంత్రం రేపు ఉదయాన్నే ఇండిగో ఫ్లైట్ ఎక్కేసి బెంగళూరు వెళ్ళిపోతాడు అతనికి రాష్ట్ర ప్రజలు గురించి వారి అభివృద్ధి సంక్షేమ గురించి ఆలోచించే బాధ్యత లేదు. నిజంగా జగన్‌కి బాధ్యత ఉంటే అసెంబ్లీ సమావేశాలకు రావాలి అక్కడ తిరుపతి లడ్డు గురించి చర్చించాలి బాధ్యత కలిగిన వాడు అయితే అతని తిరుపతి లడ్డు గురించి చర్చిద్దాం అనే కోరాలి గెలిచేదాక ప్రమాణ స్వీకారానికి వచ్చారు తప్పు ఒకసారి అయినా అసెంబ్లీ ముఖం చూసారా అసెంబ్లీ రాకుండా ఉన్న జగన్ క్రికెట్ టీంకి ఎమ్మెల్యే జీతాలు ఎందుకు ప్రోటో కాల్స్ ఎందుకు కూటమి ప్రభుత్వం కచ్చితంగా చట్టబద్ధమైన పాలన చేస్తుంది ప్రజలు మధ్య విభేదాలు సృష్టించేలా కుట్రపూరిత రాజకీయాలు చేసేవారికి కట్టడి చేస్తాము మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకోవాలి ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలి మన యువతకు ఉపాధి ఉద్యోగాలు అవకాశాలు పెంచాలి గ్రామీణ ప్రాంతాలలో కూడా మౌలిక వసతులు కల్పించాలి అనే దిశగానే ముఖ్యమంత్రి ముందుకు వెళుతున్నారు. జగన్ అరాచకంతో ముందుకు వెళ్లాలి అనుకుంటే కచ్చితంగా అడ్డుకుంటాము ఆయనకు మాదిరి అటవీక పాలన చేయడం మా కూటమికి ప్రభుత్వానికి తెలియదు మాది అభివృద్ధి పాలన. ఈ కార్యక్రమంలో జనసేన మండల నాయకులు మాదాసు నరసింహ, షేక్ రియాజ్, మద్దూరి మన్మధ, నారకట్ల గంగయ్య , మాదాసు శివ, పెద్దం గారి సాయి, కొనిశెట్టి చక్రి, దాది రామచంద్ర, మహంకాళి నాగేంద్ర, తమ్మిశెట్టి వెంకటేష్, మాదినేని రాజా, గంధం శెట్టి వెంకటేష్, కోలా మని, మోదిగల రామయ్య, ప్రణీత్ గౌడ్ తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకి సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ చేసిన ముక్కా వరలక్ష్మి



రైల్వే కోడూరు, ఫిబ్రవరి 05, మనం న్యూస్ తిరుపతి జిల్లా రైల్వేకోడూరు మండలంకి చెందిన వెంబకం మునిప్రసాద్ ఇటీవల మృతి చెందడంతో కుటుంబ సభ్యురాలు వెంబకం పావని కి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ. 1,29,138 విలువైన చెక్కును రైల్వే కోడూరు నియోజక వర్గం టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి అందజేశారు. ఈ సందర్భంగా ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ ప్రజల కష్టాలను ప్రభుత్వం ఎప్పుడూ పట్టించుకుంటుంది. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యానికి తక్షణ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# తనిఖీ కోసం వెళితే రేషన్ షాపు బంద్: ఏపిఫుడ్ కమీషన్ చైర్మన్



సిద్ధవటం ఫిబ్రవరి 05(మనం న్యూస్)

తాను తనిఖీల కోసం వెళితే దిగువ సిద్దవటంలో ఓ రేషన్ డీలర్ షాపు మూసేసి వెళ్లాడని ఏపి ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి తెలిపారు. ప్రతి స్కూల్లోనూ పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని ఆయన కోరారు. అప్పుడు పిల్లలు చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరు కుంటారన్నారు. ప్రతి పాఠశాలలో పిల్లలకు ఎంత మొత్తంలో ఫుడ్ ఇవ్వాలనే డిస్ ప్లే బోర్డులు ఏర్పాయాలని కోరారు.





# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

**రూ.5,80,789ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**



రాజంపేట మనం న్యూస్ ఫిబ్రవరి 5 కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకున్న వారే ప్రత్యక్ష దైవం అని,మంచి పని చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని గుర్తుంచుకోవాలని చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. గురువారం నాడు స్థానిక పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 5,80,789 గల 13 చెక్కులను లబ్ధిదారులకు చమర్తి జగన్ మోహన్ రాజు అందజేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ముఖ్య మంత్రి సహాయ నిధి ఒక వరం అని,వైద్యం కోసం దరఖాస్తు చేసుకున్నా వెంటనే సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేస్తున్నట్లు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అధే విధంగా అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్న పేద కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఉపశ మనాన్నిస్తుందని చమర్తి తెలియజేశారు. అంతకుముందు సీఎం సహాయనిధి దరఖాస్తు చేసుకున్న వెంటనే ఆర్థిక చేయూత అందించిన, ముఖ్యమంత్రి చంద్రబాబుకి, నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్‌రాజు గార్లకు లబ్ధిదారులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు మేడికొండ రవికుమార్ నాయుడు,మన్నూరు సొసైటీ చైర్మన్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు, కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి రేవూరి నరసింహ, సొసైటీ డైరెక్టర్ బండారు రెడ్డి శేఖర్ గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓదివీడులో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమావేశం

**పాల్గొన్న కుటుంబ సాధికార సారథులు – పార్టీ పటిష్టత, పల్లెల వారిగా సమస్యల పరిష్కారం పై చర్చ**

**చరవాణి ద్వారా టిడిపి శ్రేణులతో మాట్లాడిన నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు**

**సమస్యల పరిష్కారం పై భరోసా – ఉత్సాహంగా పాల్గొన్న తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు**



వీరబల్లి మనంన్యూస్, ఫిబ్రవరి5, కడప జిల్లా.

రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు గారి ఆదేశాల మేరకు మండలంలోని ఓది వీడు గ్రామ పంచాయతీకి సంబంధించి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల సమావేశాన్ని గురువారం యర్రం రాజు గారి పల్లి సమీపంలోని తోటలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కుటుంబ సాధికార సారథులతోపాటు వివిధ కమిటీలకు సంబంధించిన కార్యవర్గం సభ్యులు, బూత్ కన్వీనర్ లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకట్రామరాజు అధ్యక్షతన ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. టిడిపి పార్టీ పటిష్టత తో పాటు ,పల్లెల వారిగా కార్యకర్తలు తెలియజేసిన సమస్యల పరిష్కారం పై మండల టిడిపి అధ్యక్షులు ఎం భానుగోపాల్ రాజు చర్చించడం జరిగింది. రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చమర్తి జగన్మోహన్ రాజు చరవాణి ద్వారా తెలుగు దేశం కుటుంబ సభ్యుల తో మాట్లాడుతూ పల్లెల వారిగా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరిస్తామని కార్యకర్తలకు భరోసా నింపారు. కుటుంబ సాధికార సారథులు, బూత్ కన్వీనర్లు పార్టీ కోసం ఏ విధంగా పని చేయాలి, ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియజేసి ఎలా అందించాలో ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వెంకట్రామరాజు,సుబ్బరామ రాజు, బూత్ కన్వీనర్‌లు సుధాకర్, సిద్దిరాజు,క్లస్టర్ ఇంచార్జ్ చలపతి, జనరల్ సెక్రెటరీ రామాంజనేయులు, సర్పంచ్ నాగార్జున ఆచారి, సొసైటీ ప్రెసిడెంట్ రాజా నాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సౌజన్య , సీనియర్ నాయకులు రామచంద్ర, రఘురామ రాజు, రామ్మోహన్ రాజు, రాచరాయుడు, చంద్ర రాజు, రవీంద్ర రాజు, సుబ్బరామ రాజు, ఖాదర్ బాషా, మహిళలు ,యువకులు పలువురు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా తల్లెం భరత్ కుమార్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు

**వాడవాడల అభిమానంతో కేక్ కటింగ్ కార్యక్రమాలు**

**వైసీపీ పార్టీలో తనకంటూ ప్రత్యేకత సంపాదించుకున్న భరత్ కుమార్ రెడ్డి**

**కార్యకర్త స్థాయి నుండి డి ఆర్ యు సి సి సభ్యుడి వరకు ప్రస్థానం**





రైల్వే కోడూరు, ఫిబ్రవరి 05, మనం న్యూస్ :తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లి మండలం మంగంపేట కాపుపల్లిలో మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన తల్లెం భరత్ కుమార్ రెడ్డి చిన్ననాటి నుండి నేటి వరకు తన తల్లిదండ్రులు నేర్పిన మంచితనం నేటికీ కొనసాగుతుంది. శత్రువు కైనా సాయం చేసే గుణం ఉన్న మహోన్నత గుణగణాలలో భరత్ కుమార్ రెడ్డి ఒక్కడు అనడంలో సందేహం లేదు అని అటు ప్రజలు ఇటు పార్టీ కార్యకర్తలు అంటుంటారు. నేడు అనగా ఫిబ్రవరి 5 గురువారం భరత్ కుమార్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా వాడవాడలా ఆయన ను అభిమానించే ఆరాధించే అభిమానులు పార్టీ కార్యకర్తలు ఒక పండుగలా చేసుకోవడం చూస్తుంటే ప్రజల్లో ఇంతటి అభిమానం ఎలా సాధించాడు అంటూ విమర్శకులు సైతం ఆలోచింపజేసే విధంగా ఉంది. అంతేకాకుండా జన్మదినోత్సవం సందర్భంగా ఉదయం భరత్ కుమార్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి శివాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఐఫోన్లు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాలు మరియు పేదలకు వస్త్ర దానం చేసి తన ఉదారతను చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా పుట్టినరోజు సందర్భంగా ఇంతటి అభిమానాన్ని నాపై చూపించిన ప్రతి ఒక్క కార్యకర్తకు అభిమానికి శ్రేయోభిలాషికి మిత్రులకు నా కుటుంబ సభ్యులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ఇలాగే మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాపాడుకుంటానని నా స్థాయి వరకు ఎవరికీ ఏ ఇబ్బంది వచ్చినా ముందు వరుసలో నేనే ఉంటూ వారికి అండగా నిలబడతానని ఈ సందర్భంగా వారికి హామీ ఇస్తూ శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.







## 3 వ వార్డు టిడిపి ఇంచార్జ్ ఖాదర్ వలీ ఇచ్చిన విందులో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

మనం న్యూస్ : గురువారం రోజు పట్టణంలోనే మూడవ వార్డు టిడిపి ఇంచార్జ్ షేక్ ఖాదరవల్లి ఇచ్చిన విందులో పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .. ఈ కార్యక్రమానికి వెళ్లిన మంత్రివర్యులకు వార్డు టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు గజమాలతో ఘన స్వాగతం పలికి లక్ష్మీ హాల్ వీధులలో ర్యాలీ నిర్వహించారు... ఈ కార్యక్రమంలో పట్టణ మైనార్టీ టిడిపి నాయకులు మరియు టిడిపి సీనియర్ నాయకులు మడితాటి శ్రీనివాసులు రెడ్డి, రంజిత్ రాయల్, మైనుద్దిన్, అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం

వెలిగల్లు ద్వారా ప్రతి చెరువుకు నీరందించి వ్యవసాయరంగాన్ని పెంపొందించడమే తమ లక్ష్యం

సుద్దమల్ల పంచాయతీ రేకులకుంట చెరువుకు జలహారతి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

పాల్గొన్న ఇరిగేషన్ అధికారులు,మండల టిడిపి ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు





రాయచోటి, మనం న్యూస్, ఫిబ్రవరి 5 ,అన్నమయ్య జిల్లా.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని,వెలిగల్లు జలాశయం ద్వారా ప్రతి చెరువుకు నీరు అందించి వ్యవసాయ రంగాన్ని పెంపొందించడమే తమ లక్ష్యమన్నారు ఏపీ రవాణా, క్రీడల, యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి .. రామాపురం మండలం సుద్దమల్ల పంచాయతీలోని రేకలకుంట చెరువుకు జల హారతి కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.ఇరిగేషన్ అధికారులు,టిడిపి ప్రజాప్రతినిధులు,నాయకులతో కలిసి పూజలు నిర్వహించి రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో రైతుల కష్టాలను పట్టించుకోకుండా కేవలం మాటలకే పరిమితం అయ్యారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఇచ్చిన హామీలు చెప్పిన పథకాలు ప్రతి ఒక్కటి కూడా ప్రజలకు చేరువచేస్తుందన్నారు. ఇప్పటికే రైతులకు నాణ్యమైన విత్తనాలతో పాటు అన్నదాత సుఖీభవ, సబ్సిడీ డ్రిప్ పరికాలలో సకాలంలో అందేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. రైతు సోదరులు కూడా ప్రభుత్వం అందించే సబ్సిడీ ఇతర పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వీరబల్లి నాగబసిరెడ్డి దుశాలువతో సన్మానించి గజమాలతో సత్కరించారు..

# వరుస లాభాలకు బ్రేక్.. నష్టాల్లో ముగిసిన మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లలో మూడు రోజులుగా కొనసాగుతున్న లాభాల జోరుకు గురువారం బ్రేక్ పడింది. అంతర్జాతీయ పరిణామాలు, విదేశీ సంస్థాగత పెట్టుబడుల సరళిపై స్పష్టత కోసం మదుపరులు వేచి చూసే ధోరణి అవలంబించడంతో సూచీలు నష్టాల్లో ముగిశాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 503 పాయింట్లు నష్టపోయి 83,313 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 113 పాయింట్లు తగ్గి 25,642 వద్ద క్లోజ్ అయింది. బ్రాడర్ మార్కెట్లలోనూ అమ్మకాల ఒత్తిడి కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.28 శాతం నష్టపోగా, స్మాల్‌క్యాప్ 100 సూచీ 1.29 శాతం మేర పతనమైంది. రంగాల వారీగా చూస్తే, పీఎస్‌యూ బ్యాంకింగ్ సూచీ 0.38 శాతం లాభపడటం మినహా మిగిలినవన్నీ నష్టాల బాట పట్టాయి. మెటల్ రంగం అత్యధికంగా 1.02 శాతం పతనం కాగా, ఐటీ, ఆటో రంగాలు అర శాతానికి పైగా నష్టపోయాయి. ఇటీవల బాగా పెరిగిన షేర్లలో కొందరు లాభాల స్వీకరణకు మొగ్గు చూపారని విశ్లేషకులు తెలిపారు. అమెరికా-ఇరాన్ చర్చల పురోగతిపై స్పష్టత కోసం కూడా మార్కెట్ వర్గాలు ఎదురుచూస్తున్నాయి. నిఫ్టీకి 25,58025,600 స్థాయి వద్ద మద్దతు లభించినప్పటికీ, సూచీ పరిమిత శ్రేణిలోనే కదలాడింది. స్వల్పకాలంలో నిఫ్టీ 25,580 – 25,750 మధ్య కదలాడవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరోవైపు, అమెరికా డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 90.32 వద్ద స్థిరంగా కొనసాగింది.

## రెవిన్యూ సమస్యలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి ,మనం న్యూస్, ఫిబ్రవరి 5, అన్నమయ్య జిల్లా.
గురువారం రామాపురం మండలం పర్యటన సందర్భంగా సుద్దమల్ల గ్రామం,రేకలకుంట నందు ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ....రామాపురం మండలంలో రెవెన్యూ సమస్యలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తహసిల్దార్, వీఆర్వోలకు సూచించారు.ప్రభుత్వం రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ప్రజలు రెవెన్యూ సమస్యలపై కార్యాలయాలు చుట్టూ తిరగకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు.. రామాపురం మండలంలో రెవిన్యూ సమస్యలు ఉన్నట్లు నా దృష్టికి రాకుండా మండల స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ కు సూచించారు..ఈ కార్యక్రమంలో మండలంలోని వెలిగల్లు నీటిని అన్ని చెరువులకు నింపినందుకు ఇరిగేషన్ అధికారులను మంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సురేంద్రారెడ్డి మరియు టిడిపి నాయకులు రమేష్ రెడ్డి, వినోద్ రెడ్డి, అంజన్ రెడ్డి,చెన్న కృష్ణ రెడ్డి, నాగ సుబ్బారెడ్డి, ఎర్రగుడి చంద్రశేఖర్ రెడ్డి, నాగబాసిరెడ్డి,రమణ, మహబూబ్బాషా,హరినాథ్ రెడ్డి మరియు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలి

అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనురాధ



రాయచోటి, మనం న్యూస్, ఫిబ్రవరి 5, అన్నమయ్య జిల్లా.: సంబేపల్లి మండలాన్ని సందర్శించిన అన్నమయ్య జిల్లా సమగ్ర శిక్ష ఏపీసీ(అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్) అనురాధ అన్నమయ్య జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ APC అనురాధ సంబేపల్లి మండలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె కేజీబీవీ పాఠశాల, జిల్లా పరిషత్ హై స్కూల్ శెట్టిపల్లి మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ దేవపట్లలను సందర్శించారు.
పాఠశాలల సందర్శన సమయంలో సంబంధిత హెడ్‌మాస్టర్లు / ప్రిన్సిపాళ్లతో సమావేశమై, సమగ్ర శిక్ష గ్రాంట్లకు సంబంధించిన యుటిలైజేషన్ సర్టిఫికేట్స్ (ఖజం) ను తక్షణమే ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు.
అలాగే పదో తరగతి చదువుతున్న విద్యార్థులతో మమేకమై, పరీక్షలకు సంబంధించిన విలువైన సూచనలు అందజేశారు. పదో తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని హెడ్‌మాస్టర్లు, ఉపాధ్యాయులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.
ఈ సందర్భంగా శెట్టిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో విద్యార్థినులకు మరుగుదొడ్ల సౌకర్యం లేకపోవడం గురించి హెడ్‌మాస్టర్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు అనురాధ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఏపీసీ గారు అడిషనల్ క్లాస్‌రూములు, మరుగుదొడ్లు మరియు ప్రహరీ గోడ నిర్మాణానికి శాంక్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు.
సందర్శనలో భాగంగా సంబేపల్లి మండలంలోని శ్రీ నల్ల గంగమ్మ దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో ఏపీసీ కోఆర్డినేటర్ శ్రీ వెంకటరామయ్య, చంద్రశేఖర్ సంబేపల్లి మండల విద్యాశాఖ అధికారులు ,రమాదేవి, శ్రీ నువాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఆలయంలోని మంటలను ప్రత్యక్షంగా చూస్తే.. పక్షవాతం నయమవుతుందట...!





మన దేశంలో కొన్ని వేల సంఖ్యల దేవాలయాలు ఉన్నాయి. అందులో కొన్ని ఆలయాలు మాత్రం ఎంతో విశిష్టత, ప్రాముఖ్యత, ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. మన తెలుగు రాష్ట్రాల్లో కూడా అలాంటివెన్నో ఉన్నాయి. ఉదాహరణకు లేపాక్షిలో కింద ఎలాంటి సపోర్ట్ లేకుండా ఓ రాతి స్తంభం ఇప్పటికీ కనిపిస్తుంటూ ఉంటుంది. అలాగే కర్నాటకలో రాళ్లను మీటితే సంగీత శబ్దం వస్తుంది. ఇక తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోని అనేక ఆలయాల్లోని మిస్టరీల గురించి మనలో చాలా మందికే తెలుసు... అయితే ఉత్తర భారతంలోని ఆలయాల గురించి.. అక్కడ దేవతల గురించి మన తెలుగు రాష్ట్రాల ప్రజలలో అతికొద్ది మందికే తెలుసు. ఉత్తర భారతం అనగానే మనందరికీ ఉత్తరప్రదేశ్ లోని కాశీ, వారణాసి ఎక్కువగా గుర్తొస్తుంటాయి. వీటన్నింటి సంగతి పక్కనబెడితే.. ఇలాంటి మిస్టరీలుగా ఉన్న దేవాలయాల్లో ఆ రాష్ట్రంలోని ఓ దేవాలయం కూడా ఉంది. అక్కడున్న దేవత దానంతట అదే అగ్నిస్నానమాచరిస్తుందట.. అంటే అక్కడ మంట ఆటోమేటిక్ గా వచ్చేస్తోందట. ఇంతకీ ఆ మందిరం ఎక్కడ ఉంది.. ఆ ఆలయం యొక్క విశిష్టత.. చరిత్ర ఏంటి అనే పూర్తి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం...

ఈ విశ్వంలోనే వినాయ కుడి ఫొటో ఉన్న ఏకైక ముస్లిం దేశమేదో తెలుసా? ఆ గుడి ప్రత్యేకత.. రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయ్ పూర్ సమీపంలోని ఆ గుడిలో అగ్నిని నీరుగా తీసుకునే దేవాలయం ఇదాన మాతాలయం. ఈ గుడిలో ఓ ప్రత్యేకత ఉంది. ఈ గుడి ఆరావళి పర్వతాల సమీపంలో ఉంటుంది. ఇది ఉదయపూర్ కు 60 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ గుడి నిర్మాణం పైన రూఫ్ లేకుండా చతురస్రాకారంలో ఉంటుంది. మేవాల్ మహారాణి.. ఇదాన ఉదయపూర్ మేవాల్ మహారాణి పేరు మీద ఉన్న ఆ దేవాలయం చుట్టుపక్కల ఎంతో ప్రసిద్ధి గాంచింది. ఇక్కడ ఉన్న దేవాలయంలో అగ్నిని స్నానంగా తీసుకుంటుందట. ప్రతి నెలా రెండు లేదా మూడుసార్లు అమ్మ వారు ఇలాంటి స్థితిలో ఉంటారని అక్కడి స్థానిక ప్రజలు చెబుతున్నారు. అక్కడ మంట దానంతట అదే వస్తుంది. అమ్మవారి విగ్రహం తప్ప.. ఆ దేవాలయంలోని అమ్మవారి విగ్రహం తప్ప అక్కడున్న ప్రతి వస్తువు అగ్నికి ఆహూతి అవుతుంది. ఈ పరమ పవిత్రమైన సుందరమైన ఘట్టాన్ని చూసేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తుంటారు.

కన్యరాశిలోకి బుధుడి ఎంట్రీ వల్ల ఏ రాశి వారికి లాభమంటే...! ఎన్ని పరి శోధనలు చేసినా.. అయితే ఇది ఎలా సాధ్యపడు తుందని.. మంట ఎక్కడి నుండి వస్తుంది.. ఎలా వస్తుందనే విషయాలపై పరిశోధకులు ఎన్ని పరిశోధనలు చేసిన ఫలితం లేకపోయింది. దీంతో ఇది ఇప్పటికీ మిస్టరీగానే మిగిలిపోయిందట. పక్షవాతం, మానసిక ఆందోళన విముక్తికి.. ఆ ఆలయానికి ఉన్న ప్రత్యేక గుర్తింపు వల్ల భక్తులు ఎక్కువ సంఖ్యలో వస్తుంటారు. ముఖ్యంగా పక్షవాతం, మానసిక ఆందోళనకు గురవుతున్న వారు వారి రోగాలను నయం చేసుకునేందుకు ఇక్కడకు వస్తుంటారు. ఈ ఆలయంలోని అమ్మవారి ఆశీర్వాదం తీసుకుంటే అన్ని రోగాల నుండి విముక్తి దక్కుతుందని భక్తులు నమ్ముతారు. జ్వాలాదేవి రూపం.. ఈ ఆలయంలో ఉండే అమ్మవారు జ్వాలాదేవి రూపాన్ని ఆవహించిందని ఈ దేవాలయ పూజారులు చెబుతున్నారు. ఈ ఆలయంలో వచ్చే మంట దాదాపు 10 నుండి 20 అడుగుల వరకు వస్తుందట. మంటలను ప్రత్యక్షంగా చూస్తే.. ఆలయంలో అమ్మవారి మంటలను ప్రత్యక్షంగా చూసిన వారికి సకల పాపాలు తొలగిపోయి.. పుణ్య ఫలం చేకూరుతుందని చాలా మంది భక్తులు నమ్ముతారు. అలాగే ఆ ఆలయంలో ఉన్న త్రిశూలాన్ని పూజిస్తే సంతాన భాగ్యం కలుగుతుందని, అందుకే ఆ త్రిశూలానికి ప్రత్యేక పూజలు చేస్తారట. పక్షవాతం ఉండే రోగులకు ఆరోగ్యం కుదుటపడుతుందని, వారి కోరికలన్నీ తీరుతాయని నమ్ముతారట.